# పత్రికా ప్రకటన

తేది.04.10.2017.

## అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు దొంగిలించిన నిందితుడు మరియు జువనైల్ అరెస్ట్

***సుమారు రూ.4,700 విలువైన 4 సెల్‌ఫోన్‌లు మరియు నగదు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు దొంగతపాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర నేరస్తులు, పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, ఇళ్ళ దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.04.10.2017న విజయవాడ సి.సి.యస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు కట్టా బాలరాజు (19) మరియు జువనైల్ నిందితుడు (16) అనే వారిని విజయవాడ గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి స్వర్ణాకాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది.

విచారణలో పై నిందితులు విజయవాడ, న్యూరాజరాజేశ్వరి పేటకు చెందినవారు. వీరు చెడు వ్యసనాలకు అలవాటు పడి, తేలికగా డబ్బులు సంపాదించాలని, ఇళ్ళల్లో దొంగతనాలు చేయడం ప్రారంబించాడు. ఈ క్రమంలో విజయవాడ, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లలో దొగతనం కేసులో వీరిద్దరు అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి గత రెండు నెలల క్రిందట జైలు నుండి బయటకు వచ్చి విజయవాడ న్యూరాజరాజేశ్వరి పేటలో ఉంటూ వీరిద్దరూ కలసి మరలా దొంగతనాలు చేశారు.

ఈ క్రమంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్ అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.28.08.2017వ తేది రాత్రి సమయంలో దేవీనగర్ మొదటి లైనులో తిరుగుతూ తలుపు తెరచిఉన్న ఇంటిలోకి ప్రవేశించి నాలుగు సెల్‌ఫోన్‌లు మరియు నగదును దొంగిలించి వాటిని ఈ రోజు గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధి స్వర్ణాకాంప్లెక్స్ సమీపంలో అమ్ముటానికి ప్రయత్నించుచుండగా సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు వారిద్దరిని ది.04.10.2017న అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.4,700 విలువ చేసే 4 సెల్‌ఫోన్‌లు మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది. జువనైల్ నిందితుడిని జువనైల్ హోమ్‌కు పంపడమైనది.

**1) మొత్తం సెల్‌ఫోన్‌లు – 4 మరియు నగదు**

**2) వాటి విలువ సుమారు రూ.4,700.**

-- xx --